నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

సోమవారం 16 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 16, 2023 | NALGONDA | పేజీలు : 12 PAGES

# ప్రతి ఇంటా కేసీఆర్ ధీమా

## అన్ని వర్గాలు మెచ్చేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో



- బీపీఎల్ కుటుంబాలకు రూ.5లక్షల కేసీఆర్ బీమా
- రైతుబంధు దశలవారీగా రూ.16వేలకు పెంపు
- ఆసరా పింఛన్లు రూ.5,016కు, దివ్యాంగులకు రూ.6,016కు పెంపు
- అర్హులైన మహిళలకు రూ.400కే వంటగ్యాస్ సిలిండర్
- అగ్రవర్ణ పేదలకు సైతం గురుకుల విద్య
- రూ.15లక్షలకు ఆరోగ్యశ్రీ గరిష్ఠ పరిమితి
- సీపీఎస్ ఉద్యోగులకు తీపి కబురు
- అసైన్డ్ భూమి పట్టాలు, అనాథ పిల్లలపైనా ప్రత్యేక పాలసీ
- జిల్లా వ్యాప్తంగా సంబురాల్లో సబ్బండ వర్గాలు
- పలుచోట్ల సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు
- పటాకులు కాల్చి పండుగ చేసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు

### సంక్షేమ పథం.. సకల జనహితం













సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మ్యానిఫెస్టో అంశాలు వెలువడిన వెంటనే ఆదివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతోపాటు సామాన్య ప్రజలు సైతం సంబురాలు జరుపుకొన్నారు. మ్యానిఫెస్టోను స్వాగతిస్తూ పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు చేశారు. కేసీఆర్ బీమా– ప్రతి ఇంటా ధీమా పేరుతో బీపీఎల్ కుటుంబాలకు రూ.5లక్షల బీమా, రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్, అర్హులైన మహిళలందరికీ రూ.3వేల భృతి పథకాలపై ప్రశంసల వర్షం కురుస్తున్నది. దాంతోపాటు ఆసరా పెన్షన్లను దశలవారీగా రూ.5,016కు, దివ్యాంగులకు రూ.6,016కు పెంచడం పట్ల లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తమవుతున్నది. ఇక రైతుబంధు పథకం ద్వారా ఏడాదిలో ఎకరానికి గరిష్ఠ సాయం రూ.16,000లకు పెంచడం పట్ల రైతన్నల్లో హర్షం వ్యక్తమవుతున్నది. మరోసారి రైతు బంధు పెంపుతో రైతు బాంధవుడిగా కేసీఆర్‌ను కీర్తిస్తున్నారు. ఇక తెల్లరేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టనున్నట్లు ప్రకటించారు. పేదలకు ఇండ్ల స్థలాలు, అసైన్డ్ ల్యాండ్స్‌తో పాటు అనాథ పిల్లల కోసం ప్రత్యేక పాలసీ తీసుకొస్తామని మ్యానిఫెస్టోలో వెల్లడించారు. వీటితోపాటు ఇప్పటికే కొనసాగుతున్న దళితబంధు, బీసీలకు రూ.లక్ష సాయం, గృహలక్ష్మితో పాటు మిగతా అన్ని పథకాలను విజయవంతంగా కొనసాగించనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. తాజాగా మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రజలకు కోట్లాది రూపాయల లబ్ధి చేకూరనున్నది.

– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్15 (నమస్తే తెలంగాణ)

7లో..



కట్టంగూర్‌లో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

## బీఆర్ఎస్ అభ్యర్థులకు బీ ఫారాలు



ప్రగతి భవన్‌లో ఆదివారం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి బీఆర్ఎస్ బీ ఫారాలు అందుకుంటున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, నోముల భగత్

## నేడు భువనగిరికి సీఎం కేసీఆర్



భువనగిరిలో ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లు

- పట్టణంలో ప్రజా ఆశీర్వాద సభకు హాజరు
- ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో ఏర్పాట్లు పూర్తి
- 60వేల మంది తరలివస్తారని అంచనా
- స్వచ్ఛందంగా వచ్చేందుకు జనం సన్నద్ధం
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పైళ్ల, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల

2లో..

## బీఆర్ఎస్‌లో వలసల జోరు

**మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్న కాంగ్రెస్ నేతలు**

నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు ఆదివారం మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. నల్లగొండ ఎంపీపీ మనిమద్దె సుమన్‌తోపాటు చిట్యాల మున్సిపాలిటీకి చెందిన 4వ వార్డు కౌన్సిలర్ జమాండ్ల జయమ్మాశ్రీనివాస్‌రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ గోధుమగడ్డ పద్మాజలంధర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కందాటి రమేశ్‌రెడ్డి తదితరులు గులాబీ కండువా కప్పుకొన్నారు. మంత్రి కేటీఆర్ వెంట మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి ఉన్నారు.

*– నల్లగొండ/చిట్యాల, అక్టోబర్ 15*



మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన చిట్యాలకు చెందిన కౌన్సిలర్లు, నాయకులు

8లో..

## ఆరు స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన

- మిగతా స్థానాలపై కుదరని సయోధ్య

నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్15(నమస్తే తెలంగాణ) : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఐదు అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. నల్లగొండకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, హుజూర్‌నగర్‌కు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడకు పద్మావతి, నకిరేకల్‌కు వేముల వీరేశం, నాగార్జునసాగర్‌కు కుందూరు

మిగతా IVలో...